


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

కాకినాడ జిల్లా
కోనసీమ జిల్లా
తూర్పు గోదావరి జిల్లా
అల్లూరి సీతారామరాజు జిల్లా

శనివారం,27 సెప్టెంబర్ 2025

8 పేజీలు


# అక్రమాల పుట్ట

## అనుమతులు లేకుండా నకిలీ అయోధ్య రామమందిరం

# అగౌరవం - నేరం



## రాజమహేంద్రవరంలో భక్తి పేరుతో దోపిడీ

- అయోధ్య రామమందిరం వాస్తు శిల్ప డిజైన్ ఒక సృజనాత్మకమైన గొప్ప వరం ... కాపీ చేయడం చట్టపరమైన, నైతిక విలువలు, మతపరమైన సమస్యలకు దారి తీస్తుంది
- ఒక ఆలయం యొక్క వాస్తుశిల్పం, కళాత్మక రూపకల్పన, డిజైన్ వంటివి కాపీ రైట్ చట్టం ద్వారా రక్షింపబడతాయి... అనుమతి లేకుండా అయోధ్య రామమందిరం నకిలీ తయారీ సెట్‌లు వేయడం చట్టవిరుద్ధం
- అయోధ్య రామమందిరం ఒక ముఖ్యమైన సాంస్కృతిక వారసత్వ చిహ్నం... అటువంటి గొప్ప కళలను కాపీ చేయడం, నకిలీవి తయారు చేయడం అంటే వాటి పవిత్రతను దెబ్బతీయడమే
- అయోధ్య రామమందిరానికి లోతైన మతపరమైన - సాంస్కృతిక ప్రాముఖ్యత ఉంది దాని నమూనాని కాపీ చేసి నకిలీ తయారు చేయడం... టిక్కెట్ పెట్టి ఒక సెట్టింగ్‌గా ఉపయోగించడం వంటివి ఆలయం పట్ల అగౌరవంగా భావించి... అటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి
- డబ్బులు కోసం ఆలయాలను కాపీ కొట్టి సెట్టింగులను చేయడం...వాటిని నిజమైన ఆలయాలుగా ప్రచారం చేయడం మోసపూరితంగా ప్రవర్తించిన అక్రమార్కులపై సెక్షన్ 318 బిఎన్ఎస్ యాక్ట్ ప్రకారం అరెస్టు చెయ్యాలని చట్టాలు చెబుతున్నాయి
- లాలాచెరువు వద్ద ఓ ప్రైవేటు స్థలంలో అయోధ్య రామమందిర నిర్మాణానికి అనుమతులు లేవు : సిటి ప్లానర్ కోటయ్య




అయోధ్య రామ మందిరం కోట్లాది మంది హిందువుల విశ్వాసానికి ప్రతీక. దశాబ్దాల తర్వాత సుప్రీంకోర్టు తీర్పుతో 2024 జనవరి 22న రామ మందిరాన్ని ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. ఇది శ్రీరాముడి జన్మస్థలంగా విశ్వసించబడుతుంది. శతాబ్దాలుగా భక్తికి, ఆధ్యాత్మికతకు నిలయంగా ఉంది.

అటువంటి కోట్లాది మంది హిందువుల విశ్వాసాన్ని పెట్టుబడిగా పెట్టి... అయోధ్య రామమందిరం నకిలీ సెట్టింగ్‌ను నగరపాలక సంస్థ టౌన్ ప్లానింగ్ విభాగం నుంచి ఎటువంటి అనుమతులు తీసుకోకుండా, భక్తి పేరుతో మోసం, దోపిడీ తప్ప హిందూ సమాజాన్ని ఉద్ధరించే పని ఒక్కటీ చేయలేదు. పైగా అయోధ్య రాముడి పేరుతో రూ.100 టిక్కెట్‌తో కోట్ల రూపాయల వ్యాపారానికి బరితెగించారు. రాజమహేంద్రవరం కార్పొరేషన్ పరిధిలో గల లాలాచెరువు ఎన్‌హెచ్16 వద్ద గల లక్ష్మి హ్యుండాయ్ కారు కంపెనీ వెనుక గ్రౌండ్స్‌లో రాయల్ ట్రేడ్ ఫెయిర్ ఎగ్జిబిషన్ పేరుతో అయోధ్య రామమందిరం నకిలీ సెట్టింగ్ ఏర్పాటు చేసి దోపిడీకి తెరలేపారు. ఎటువంటి అనుమతులు లేకుండా ఎగ్జిబిషన్ ముసుగులో అయోధ్య రామమందిరం పోలేలా సెట్టింగ్‌లు చేసి రూ.100 టిక్కెట్టుతో హిందూ భక్తుల మనోభావాలతో దందా చేస్తున్న అక్రమార్కులపై ఉమ్మడిగోదావరి జిల్లాల సూర్య బ్యూరో అందించిన క్షేత్రస్థాయిలో పరిశీలనాత్మక కథనం..

ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో :

- మిగతా 2 లో..

# జీఎస్టీ సంస్కరణలతో ప్రజలకు మేలు

**దసరా నుంచి దీపావళి వరకు - "సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్" ప్రచార కార్యక్రమాలు - కలెక్టర్ కీర్తి చేకూరి**



**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ :** జీఎస్టీ సంస్కరణలతో ప్రజలకు ఎంతో మేలు చేకూరనుందని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు. శుక్రవారం అమరావతి నుంచి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె విజయానంద్ జిల్లా కలెక్టర్లతో పలు అంశాలపై నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ హాల్ బొమ్మూరు కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి, జాయింట్ కలెక్టర్ వై మేఘ స్వరూప్ తదితరులు పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన జీఎస్టీ సంస్కరణలు ప్రజలకు ఎంతగానో మేలు చేకూర్చనున్నాయన్నారు. నిత్యావసర సరుకులు, గృహ ఉపకరణాలు, ఔషధాలు ,విద్య, స్టేషనరీఉత్పత్తులు, వస్త్రాలు , క్రీడా వస్తువులు, రవాణా, హోటల్ తదితర రంగాలలో నూతనంగా తీసుకువచ్చిన జీఎస్టీ సంస్కరణల కారణంగా సెప్టెంబర్ 22 నుంచిపన్నులు తగ్గుతాయని కలెక్టర్ వివరించారు. వ్యవసాయ ఉపకరణాల ధరలు కూడా గణనీయంగాతగ్గుతాయని అన్నారు. జీఎస్టీ సంస్కరణలతో కలిగే మేలును ప్రజలకు వివరించడానికి, అవగాహన కల్పించడానికి సూపర్ జిఎస్టి-సూపర్ సేవింగ్స్ పేరుతో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లావ్యాప్తంగా దసరా

- తరువాయి 2లో..

## గత వైసిపి ప్రభుత్వం పాలనలో

# టీటీడీ పరకామణిలో వేల కోట్ల దొంగతనం

**పీవీ రవికుమార్ దగ్గరుండి టిటిడి మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి, తాడేపల్లి ప్యాలస్ వరకు వాటాలు.. అసెంబ్లీలో ఆరోపణలు చేసిన జ్యోతుల నెహ్రూ**



**జగ్గంపేట,మేజర్‌న్యూస్ :** వైసీపీ పాలనలో తిరుమల తిరుపతి దేవస్థానాన్ని భారీగా దోచుకున్నారని టీటీడీ పాలకమండలిసభ్యుడు,జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ అసెంబ్లీలో సంచలన ఆరోపణలు చేశారు. పరకామణిలో సివి రవి రవికుమార్ 29-4-2023న దొంగిలించిన ఘటన సీసీ పుటేజీ ద్వారా రెడ్ హాన్డెడ్‌గా పట్టు పట్టుకున్నారని విచారణలో రూ.200 కోట్లు భారతీయ కరెన్సీ ఇదేవిధంగా దొంగిలించాడు అన్నది నిర్ధారణ అయిందని జ్యోతుల నెహ్రూఅన్నారు. ది.29-04-2023లో జరిగిన పరకామణి కాంప్లెక్స్‌లో జరిగిన దొంగతనం రూ.100యూఎస్ డాలర్లు కంప్లైంట్‌లో వైవి సతీష్ కుమార్ అసిస్టెంట్ విజిలెన్స్ ఆఫీసర్ దొంగతనం జరిగినరోజేఅనగాది.29-04-2023న తిరుపతి వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ ఇచ్చారు. కానీ వైసిపి ప్రభుత్వ పెద్దలు జోక్యం చేసుకుని అదే కంప్లైంట్ ది.09-09-2023న

- తరువాయి 2లో..

# అక్రమాల పుట్ట





**ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో :** రాజమహేంద్రవరం నగర పరిధిలో లాలాచెరువు వద్ద రాయల్ ట్రేడ్ ఫెయిర్ ఎగ్జిబిషన్‌లో భక్తి పేరుతో కొత్త వ్యాపారం మొదలుపెట్టారు. ఏకంగా కోట్ల మంది హిందువుల విశ్వాసపాత్రుడైన అయోధ్య రాముని రామాలయం సెట్ రూపంలో కొత్త దందాను ఎంచుకున్నారు. లాలాచెరువు ఎన్‌హెచ్16 వద్ద ఓ ప్రైవేట్ స్థలంలో ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా అయోధ్య రామాలయం నకిలీ సెట్ వేసి మరీ దర్శనాలు, చెప్పుల స్టాండ్, ఇతర పూజల పేరుతో అనుమతులు లేకుండా డబ్బులు వసూలు చేస్తున్నారు. రెండు రోజులుగా ఈ దందా నడుస్తోంది.

**దేవుడి పేరుతో వ్యాపారమా ...!**

అయోధ్య రామ మందిరం పోలిన నకిలీ సెట్‌లు వేసి ఎటువంటి అనుమతులు లేకుండా రూ.100 టిక్కెట్ ధర పెట్టి పేద, మధ్యతరగతి వర్గాల జేబులు గుల్ల చేయడానికి బరితెగించిన అక్రమార్కులు.ఇది ముమ్మాటికీ సనాతన ధర్మ స్ఫూర్తికి తూట్లు పొడవటమే...!అసలు అయోధ్య రామయ్య ఆలయ సెట్టింగ్ వేయడం ద్వారా ఏం జరుగుతుంది..?పేద,మధ్యతరగతి ప్రజల జేబులకు చిల్లులు పడుతున్నాయి. శిల్పశాస్త్రంపై అవగాహన లేని వ్యక్తులు, మద్యం, గుట్కాలు సేవించే పనివారలతో హిందూ ధర్మానికి వ్యతిరేకంగా ఆలయ సెట్టింగులు వేయించి, రూ.100 టిక్కెట్ ధరగా పెట్టి, రూ.5 చెప్పులకు ధర నిర్ణయించి మరీ దోపిడీకి తెర లేపడం చాలా దారుణం. దీనిపై వెంటనే పోలీసులు, జిల్లా కలెక్టర్ స్పందించాలి. అనుమతులులేని ఈఆలయ సెట్టింగ్‌లో ఏదైనా విరిగి పడితే...గాయాలు జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారు? అయోధ్య రాముడి పేరుతో రూ.కోట్ల దోపిడీకి దిగిన అక్రమార్కుల ఇటువంటి అక్రమ చర్యలను, చట్ట వ్యతిరేక పనులను హిందూ సమాజం చూస్తూ ఊరుకోదని చెబుతున్నారు. ఏమి జరుగుతుందో వేచి చూద్దాం..

**అనుమతులు లేవు...చట్టపర చర్యలు తీసుకొంటాం : రాజమహేంద్రవరం సిటీ ప్లానర్ కోటయ్య.**

రాయల్ ఫెయిర్ ట్రేడ్ ఎగ్జిబిషన్‌కే ఇంకా పూర్తి అనుమతులు లభించలేదని... అటువంటిది అయోధ్య రామమందిరంపోలిన సెట్టింగ్ నిర్మాణాలు తమ దృష్టిలోన లేవని... ఇటువంటి సెట్టింగులకు కాపీరైట్ చట్టం వర్తిస్తుందని, ఎవరు పడితే వారు ఎక్కడ పడితే అక్కడ ఏది పడితే అది నిర్మించడం చట్టపరమైన నరం అని సిపి కోటయ్య అన్నారు. నోటీసులు ఇచ్చి, చట్టపరమైన చర్యలు వెంటనే చేపడతామని వివరణ ఇచ్చారు.

# పెద్దనాపల్లిలో స్వస్త్ నారి సశక్త్ పరివార్ కార్యక్రమం

ఏలేశ్వరం, మేజర్ న్యూస్ : రాష్ట్రంలో ప్రతి ఒక్కరూ ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపడం కూటమి ప్రభుత్వం లక్ష్యమని కూటమి శ్రేణులు అన్నారు. ఏలేశ్వరం మండలం పెద్దనాపల్లి గ్రామంలో మండల పరిషత్ అధ్యక్షులు గొల్లపల్లి బుజ్జి సూచనలతో స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్, కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా శుక్రవారం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరంలో గ్రామ ప్రజలకు పలు రకాల ఉచిత వైద్య పరీక్షలు అందించారు. ఆరోగ్యకరమైన మహిళలు బలమైన కుటుంబాల కోసం కూటమి ప్రభుత్వం ఈ కార్యక్రమము ఏర్పాటు చేశారని తెలిపారు. మహిళలలుకు స్క్రీనింగ్, రక్తపోటు, మధుమ్యాహం, నోటి క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్, మొదలగు వ్యాధులకు డాక్టర్ బి రాంబాబు నాయక్, కె స్నేహిల్ నిర్ధారణ పరీక్షలు చేపట్టారు. అవసరమగు మందులను రోగులకు అందించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, నాయకులు సుంకర సత్యనారాయణ, వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ శెట్టి చిన్న, బుద్ధ ఈశ్వరరావు, పంచాయతీ పాలకవర్గ సభ్యులు.వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, హెల్త్ సూపర్వైజర్ కే దైవ కృప, హెల్త్ అసిస్టెంట్లు, ఎం ఎల్ హెచ్ పి లు, ఏఎన్ఎంలు, ఆశాలు, అంగన్వాడీ కార్యకర్తలు కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీపురం ప్రభుత్వ ఆసుపత్రిలో స్వస్థ నారి సశక్తి పరివార్ అభియాన్ వైద్య శిబిరం



**ఎటపాక, మేజర్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం లక్ష్మీపురం ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో శుక్రవారం స్వస్థనారి స్వశక్తి పరివార్ అభియాన్ వైద్య శిబిరం ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమం లక్ష్మీపురం ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ లక్ష్మీప్రసన్న మరియు డాక్టర్ మురళీకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ముందుగా వైద్యులు జ్యోతి ప్రజ్వలన చేసి వైద్య శిబిర కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు పంచాయతీ ప్రధాన కార్యదర్శి కనితి మధు మాట్లాడుతూ మహిళలు గర్భిణీలు బాలింతలు ఈ వైద్య శిబిరం ద్వారా వైద్య పరీక్షలు చేయించుకోవాలని భారత దేశ అభివృద్ధిలో మహిళల ఆరోగ్య పోషణ కీలక పాత్ర పోషిస్తాయని మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం సురక్షితంగా సమాజం బలంగా దేశం శక్తివంతంగా ఉంటుందని, ఈ సత్యాన్ని గుర్తించిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 20 25 సెప్టెంబర్ 17న స్వస్థ నారి స్వసక్తి కుటుంబ అనే జాతీయ ఆరోగ్య కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ అభియాన్ గాంధీ జయంతి అక్టోబర్ 2 వరకు దేశవ్యాప్తంగా అమలవుతుంది. ఈ వైద్య శిబిరాల ద్వారా అనీమియ, రక్తపోటు, డయాబెటిస్, టీబి, సికెల్ సెల్, క్యాన్సర్, గర్భసయ్య క్యాన్సర్ వంటి రోగాలపై స్త్రీలకు వైద్య పరీక్షలు, పిల్లలకు టీకాలు, యువతులకు పోషక ఆహార సలహాలు, మానసిక, రుతుక్రమ శుభ్రతలపై అవగాహనలు కల్పిస్తారని, ఆరోగ్యవంతమైన మహిళా శక్తివంతమైన కుటుంబం అనే నినాదాలు ప్రజల్లోకి వెళ్లాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు ఆసుపత్రి సిబ్బంది, ఆశ వర్కర్స్, అంగన్వాడి సిబ్బంది, స్థానిక పార్టీ నాయకులు, మొల సతీష్, కందుల కోటయ్య, పెద్ద సంఖ్యలో మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## జీఎస్టీ సంస్కరణలతో ప్రజలకు మేలు

మొదటిపేజి తరువాయి

నుండి దీపావళి వరకు ప్రచార కార్యక్రమాలు నిర్వహించ నున్నామని తెలిపారు. ఈ కార్యక్రమాలకి జాయింట్ కలెక్టర్ నోడల్ అధికారిగా, వాణిజ్యపన్నులశాఖ నోడల్ డిపార్ట్మెంట్‌గా వ్యవహరిస్తుందన్నారు. జిల్లా మండల మున్సిపాలిటీ గ్రామ వార్డు స్థాయిలో వివిధ శాఖల అధికారులతో కమిటీలు ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కల్పించే అంశంపై చర్యలు చేపడతామన్నారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో జీఎస్టీ హెల్ప్ డెస్క్ లో ఏర్పాటు చేసి ఆయా శాఖలకు సంబంధించిన ఏఏ వస్తువులపై జీఎస్టీ సంస్కరణల అనంతరం ధరలు తగ్గనున్నాయో వివరించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. సెప్టెంబర్ 25 నుంచి 29 వరకు హౌస్ హోల్డ్ సేవింగ్స్ సంబంధించి జిల్లాలోని గ్రామ వార్డు సచివాలయాలు వద్ద ప్రచార కార్యక్రమాలు నిర్వహించడం, జీఎస్టీ సంస్కరణలకు ముందు తరువాత ధరలు తగ్గడం గురించి ప్రదర్శనలు తదితరాలను వివరిస్తారు. సచివాలయ సిబ్బంది ప్రతి ఇంటికి వెళ్లి సంస్కరణల మేలును వివరిస్తారని తెలిపారు. సెప్టెంబర్ 30 నుంచి అక్టోబర్ 6 వరకు వ్యవసాయం మరియు ఇతర వృత్తులకు సంబంధించిన వ్యక్తులకు కలిగే మేలును రైతు సేవా కేంద్రాలు, జిల్లా, మండల నియోజకవర్గ కేంద్రాల వద్ద అవగాహన కల్పిస్తారన్నారు. ట్రాక్టర్ ర్యాలీలు, వ్యవసాయ పరికరాల ప్రదర్శనలు, మేళాలు, వర్క్ షాప్ లు, ఫ్లయర్ల పంపిణీ తదితర కార్యక్రమాలు నిర్వహిస్తా మన్నారు.

## గత వైసిపి ప్రభుత్వం పాలనలో టీటీడీ పరకామణిలో వేల కోట్ల దొంగతనం

మొదటిపేజి తరువాయి

లోక్అదాలత్‌లోరాజీ చేయడం విడ్డూరంగా ఉందని ఒక దొంగతనం కేసులో రాజీ చేయడం ఎక్కడ నేను చూడలేదని ఎమ్మెల్యే నెహ్రూ అన్నారు.స్వామి వారి హుండీని వైసీపీలోని కీలక నేతలు దోచుకున్నారని విమర్శించారు. టీటీడీ లో దోచుకున్న సొమ్ము తాడేపల్లి ప్యాలెస్‌కు కూడా ఇందులో వాటాలుచేరాయని వైసీపీ పాలనలోశ్రీవారి పరకామణిలో జరిగిన దొంగతనం కేసును సిట్ విచారణకు ఆదేశించాలని తెలిపారు.జగన్ ప్రభుత్వంలో టీటీడీలో సివి రవికుమార్ దగ్గరనుండి భూమన కరుణాకర్ రెడ్డి,కి ఉన్నతాధికారులుగా పని చేసిన వారికి కూడా ఇందులో వాటాలుఉన్నాయనివిమర్శించారు. సీబీసీఐడీ నివేదికలో వైసీపీ ప్రభుత్వంలో టీటీడీలోగత వైసిపిపాలనలో వేలాది కోట్లు రూపాయలు కొట్టేసేవారని...ఐదు సంవత్సరాలు దోచుకున్నారని ఆరోపించారు. లెక్కలేనన్ని ఆస్తులుకొన్నారని...దాదాపు 200 కోట్ల రూపాయలు ఆస్తులను సివి రవికుమార్ ఒక్కడే సంపాదించారని ఇంకా ఎలాంటి వారు ఎందరో ఉన్నారని ఈ సివి రవి కుమార్ వెనక రాజకీయ కుట్ర ఉంది. అని ఇతని పేరట రూ.200 ఆస్తులు ఉన్నాయని రిపోర్టో తేలిందనిపరకామణిలో గత వైసీపీ ప్రభుత్వంలో విచ్చలవిడిగా అవకతవకలు చేసినట్టు వారే ఒప్పుకొని స్టేట్మెంట్లు ఇచ్చారని ఎమ్మెల్యే నెహ్రూ అన్నారు. దేవుడు సొమ్మును దోచేసిన వారందరినీ సిట్ విచారణలో దోషులుగా నిలబెట్టి కఠినంగా శిక్షించాలని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ప్రభుత్వాన్ని కోరారు.

## మహిళా అభ్యున్నతికి ప్రభుత్వాలు కృషి



ఆత్రేయపురం, మేజర్ న్యూస్ : మహిళలకు వివిధ సంక్షేమ పథకాలు అమలు చేయడం ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల అభ్యున్నతికి విశేష కృషి చేస్తున్నాయని వైద్యాధికారి హైమశ్రీ అన్నారు. శుక్రవారం మండలంలోని ఉచ్చిలి గ్రామంలో స్వస్థనారి స శక్తి పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఆత్రేయపురం పిహెచ్సి ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించి గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం గర్భిణీ స్త్రీలకు సీమంతం నిర్వహించారు. స్థానిక మండల తెలుగు యువత అధ్యక్షుడు వెచ్చ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో పండ్లు తదితరవి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు తోటకూర సుబ్బరాజు, సర్పంచ్ మీరమ్మ, ఎంపీటీసీ మట్టా లక్ష్మి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ అరుణకుమారి, హెల్త్ సూపర్వైజర్ విజయ భాను, ఏఎన్ఎం దివ్య ప్రశాంతి, ఆశ వర్కర్ బంగారు రత్నం, నూక వేణి, అంగనవాడి సిబ్బంది పాల్గొన్నారు.

# ఆదిత్య డిగ్రీ కళాశాలలో ప్రపంచ పర్యావరణ ఆరోగ్య దినోత్సవం

**- పర్యావరణ పరిరక్షణ మన అందరి లక్ష్యం**
**- ఐడిఎ కార్యదర్శి డాక్టర్ అడ్డాల**



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం, కాకినాడ ఐడిఎ సంయుక్త ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ ఆరోగ్య దినోత్సవాన్ని నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీ.జి కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి.ఈ.వి.ఎల్ నాయుడు తెలియజేశారు. ఆదిత్య డిగ్రీ కళాశాల మైదానం సమీపంలో కాకినాడ ఐడిఎ మరియు ఆదిత్య కళాశాల ఎన్ ఎస్ ఎస్ విద్యార్థుల ఆధ్వర్యంలో భారీ ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ నాయుడు మాట్లాడుతూ మన చుట్టూ ఉన్న పర్యావరణాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్యంగా ఉంచుకోవడం మనందరి బాధ్యత అని అప్పుడే మనం రోగాల బారిన పడకుండా ఉండగలమని, పర్యావరణ ఆరోగ్య పరిరక్షణ ద్వారా భవిష్యత్తు తరాలకు సురక్షితమైన మరియు ఆరోగ్యకరమైన ప్రపంచాన్ని అందించవచ్చని తెలిపారు. కాకినాడ ఐడిఎ కార్యదర్శి డాక్టర్ అడ్డాల మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 26 న ప్రపంచవ్యాప్తంగా ప్రపంచ పర్యావరణ ఆరోగ్య దినోత్సవం జరుపుకుంటారని, మన ఆరోగ్యం, పర్యావరణ ఆరోగ్యం ఒకదానితో ఒకటి చాలా లోతుగా ముడిపడి ఉంటాయని అన్నారు. ఈ సంవత్సరం నేపథ్యం పర్యావరణ ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి మరియు మానవ ఆరోగ్యాన్ని రక్షించడానికి కృషి చేయాలని ఈ రోజు మనకు గుర్తు చేస్తుందని, మొక్కలు నాటడం, కాలుష్యాన్ని తగ్గించడం, నీటిని సంరక్షించడం వంటి చర్యల ద్వారా మనం పర్యావరణ ఆరోగ్యానికి దోహదపడవచ్చని అన్నారు.

పరిశుభ్రమైన మరియు ఆరోగ్యకరమైన పరిసరాలు ఉన్నప్పుడే మనుషులు ఆరోగ్యంగా జీవించగలుగుతారని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఎన్ఎస్ఎస్ విభాగాన్ని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రెటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, క్యాంపస్ ఇన్చార్జి మూర్తి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు టి తేజేశ్వరరావు, డి అశ్విని మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# పంచాయతీల 'ఓన్‌సోర్స్ రెవెన్యూ' పై శిక్షణ






**- ముఖ్య అతిథిగా పాల్గొన్న డిఎల్‌డిఓ ఎం.శ్యామల**

**పెద్దాపురం రూరల్, మేజర్‌న్యూస్ :** పంచాయతీరాజ్ కమీషన్ ఆదేశాల మేరకు పంచాయతీ మండల పరిషత్ కార్యాలయంలో సర్పంచ్‌లు, పంచాయతీ సెక్రటరీలకు రెండు రోజుల పాటు నిర్వహి ంచూ శిక్షణా తరగతులు ఎంపిడిఓ కె.వి.సూర్యనారాయణ ఆధ్వర్యంలో శుక్రవారం జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పెద్దాపురం డిఎల్‌డిఓ ఎం.శ్యామల పాల్గొని మాట్లాడుతూ గ్రామ పంచాయతీలలో ఏ విధంగా ఆదాయమును పెంపొందించుకోవచ్చునో ఈ శిక్షణలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, కావున ప్రతీ ఒక్కరూ పంచాయతీ ఆదాయ వనరులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆమె సూచించారు. దీనిలో భాగంగా ఎంపిడిఓ కె.వి.సూర్యనారాయణ, డిప్యూటి ఎంపిడిఓ జి.వి.శేఖరరెడ్డిలు గ్రామ పంచాయతీల ఆదాయ వనరులను పెంచుకొను మార్గములను వివరంగా తెలిపారు. వాలుతిమ్మాపురం గ్రామ పంచాయతీ సెక్రటరీ కె.వెంకటేష్ శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కట్టమూరు సర్పంచ్ దిమ్మల పుష్పరత్నం, మండల పరిషత్ కార్యాలయ ఏఓ సత్యనారాయణమూర్తి, పంచాయతీ సెక్రటరీలు బి.వి.వి.రమణ, నక్కా సత్యనారాయణ, ప్రతాప్, ఈశ్వరరావు, శ్రీనివాసరావు, అన్నపూర్ణ, జానిఖాన్, కళావతి, బషీర్, వి.శ్రీనివాసరావు, ఫణికుమార్, పలువురు పంచాయతీ సెక్రటరీలు, తదితరులు పాల్గొన్నారు.

# మామిడాడలో బోనాల పండగ

**- దేవీ నవరాత్రుల సందర్భంగా అమ్మవారికి బోనాలు**
**- అధిక సంఖ్యలో బోనాలు ఎత్తుకున్న మహిళలు**



**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** దేవీ నవరాత్రులు పురస్కరించుకుని మామిడాడ గ్రామంలో అమ్మవారికి బోనాలు సమర్పించారు. గత 19 సంవత్సరముల నుండి ఈ గ్రామంలో దేవీ నవరాత్రులలో అమ్మవారికి బోనాలు సమర్పించడం ఆచారంగా వస్తుందని భక్తులు తెలియజేశారు. అధిక సంఖ్యలో మహిళలు అమ్మవారి బోనాలు తలపై ఎత్తుకుని గ్రామం అంతా తిరిగి కనకదుర్గ అమ్మవారికి బోనాలు సమర్పించారు. ఈ గ్రామములో అమ్మవారికి బోనాలు సమర్పించడం వలన పిల్లలు లేని వారికి పిల్లలు పుడతారని, వివాహం కాని వారికి వివాహం అవుతుందని, సమస్యలు ఉన్నవారికి సమస్యలు తీరుతాయని భక్తుల ప్రగాఢ నమ్మకం. ప్రతి సంవత్సరం దేవీ నవరాత్రులలో ఈ బోనాల పండగ అంగరంగ వైభవంగా ఈ మామిడాడ గ్రామంలో జరుగుతుంది. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళలు బోనాలు ఎత్తుకుని కనకదుర్గ అమ్మవారికి సమర్పించారు. మామిడాడ గ్రామం ప్రజలంతా పాల్గొని కనుల పండగగా ఈ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చుట్టుపక్క గ్రామాల భక్తులు కూడా వచ్చి పాల్గొన్నారు.

## ఆదిత్య డిగ్రీ కళాశాలలో అన్వేక్ష -2025 కార్యక్రమం

**- భవిష్యత్ ఉద్యోగాల్లో మంచి అవకాశాలున్న రంగం డేటా సైన్స్**
**- ఎం. అరవింద్ కిరణ్**



**కాకినాడ, మేజర్ న్యూస్ :** ఆదిత్య డిగ్రీ కళాశాల బి సి ఎ డేటా సైన్స్ విభాగం ఆధ్వర్యంలో అన్వేక్ష-2025 కార్యక్రమం నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీ.జి కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి.ఇ.వి.ఎల్. నాయుడు తెలియజేశారు. ఆదిత్య డిగ్రీ కళాశాలలో డేటా సైన్స్ ప్రాధాన్యత పై ప్రత్యేక అవగాహన సదస్సు అన్వేక్ష-2025 కార్యక్రమం జరిగింది. డేటా సైన్స్ విద్యార్థులలో నైపుణ్యాల ను వెలికి తీసే ఉద్దేశ్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన డాక్టర్ నాయుడు మాట్లాడుతూ ఈరోజు ప్రపంచం మొత్తం డేటా సైన్స్ నిపుణుల కోసం ఎదురుచూస్తోంది. ప్రతి రంగంలో డేటా అనాలిసిస్ అవసరమవుతోంది. విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని ఈ కోర్సును పట్టుదలతో నేర్చుకో వాలని పిలుపునిచ్చారు. మేకిన్ ఇండియాలోయవభాగస్వామ్యం ప్రధానమని అన్నారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన డేటా సైన్స్ ఎన్ టి టి అసోసియేట్ డైరెక్టర్ ఎం. అరవింద్ కిరణ్ మాట్లాడుతూ డేటా సైన్స్ అనేది విద్యార్థులు పైతాన్, ఎస్ క్యూ ఎల్ , మిషన్ లెర్నింగ్, టూల్స్ పై దృష్టి పెట్టాలి. ప్రాజెక్ట్‌లు, ఇంటర్న్‌షిప్‌లతో అనుభవం పెంచుకోవాలి. శ్రమతో సిద్ధమైతే ఉద్యోగాలు తప్పక సాధ్యమే అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన డేటా సైన్స్ విభాగాన్ని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రెటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, క్యాంపస్ ఇన్చార్జి మూర్తి, కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి విఎస్ఎన్ కుమార్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## మరిడమ్మ దేవస్థానం నందు కూచిపూడి నృత్యం

**- పాల్గొన్న నృత్యకారిణిలు**





**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** పెద్దాపురం శ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానంలో దశమి నవరాత్రులలో భాగంగా దేవస్థాన అసిస్టెంట్ కమీషనర్ కె.విజయలక్ష్మీ ఆధ్వర్యంలో ధర్మపథంలో భాగంగా దేవస్థానం నందు కూచిపూడి నృత్యం శుక్రవారం నిర్వహి ంచారు. ఈ కార్యక్రమంలో పలువురు నృత్య కళాకారిణిలు (చిన్నారులు) పాల్గొని తమ కళారూపాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో వేదపండితులు ఐ.వి.ప్రసాదశర్మ, ఎన్.వి.శాస్త్రి, ఆసాదులు రాయ రామచంద్ర ప్రసాద్ (నాని), రాయ విజయ్‌కుమార్, సిబ్బంది ఎస్.వెంకటరమణ, వరహాలు, క్రాంతివీర్, లోవ, శివ,తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
మీరు చందాదారులుగా చేరాలనుకుంటున్నారా..
సకాలంలో పేపరు అందడం లేదా...
సంప్రదించండి సెల్ : 9989800678
అతి తక్కువ ఖర్చుతో పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, ప్రారంభోత్సవం, శ్రద్ధాంజలి, పేరు మార్పు, లీగల్ ప్రకటనలకు, మీ కార్యక్రమాలకు సంబంధించిన వార్తలు ఏవైనా సరే
సంప్రదించండి. సెల్ : 9032209779

# కానూరులో సమగ్ర సస్యరక్షణ శిక్షణ కార్యక్రమం



**పెరవలి, మేజర్ న్యూస్ :** కానూరు గ్రామంలో సెప్టెంబర్ 26వ తేదీ శుక్రవారం కేంద్రీయ సమగ్ర సస్యరక్షణ కేంద్రం, విజయవాడ వారు ఏర్పాటుచేసిన సమగ్ర సస్యరక్షణ మానవ వనరుల శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ శిక్షణలో భాగంగా వరి, అరటి, కొబ్బరి, కోకో పంటలలో సమగ్ర సశరక్షణ పద్ధతుల గురించి పంట పొలాలలోనికి రైతులను తీసుకొని వెళ్లి పంట పరిశీలన విధానం, పురుగు, తెగుళ్లు ,పోషక లోపాల గుర్తింపు గురించి రైతులకు వివరించటం జరిగినది. జాతీయ చీడపీడల నిఘా వ్యవస్థ యాప్ను డౌన్లోడ్ చేసుకోవడం ద్వారా పురుగుల గుర్తింపు మరియు వాటి ద్వారా ఇచ్చే సూచనలను గురించి రైతులకు ప్రత్యక్షంగా చూపించడం జరిగినది. పురుగుమందులు, విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేసేటప్పుడు తీసుకొనవలసిన జాగ్రత్తలు జాగ్రత్తలను గురించి మరియు పురుగు మందులు పిచికారి చేసేటప్పుడు పురుగుమందులు చేసిన తర్వాత తీసుకొనవలసిన జాగ్రత్తలను గురించి కేంద్రీయ సమగ్రత శిరక్షణ కేంద్రం, విజయవాడ సస్యరక్షణ అధికారి కే. వీరయ్య చౌదరి, అనిల్ కుమార్ బి. సహాయ సస్యరక్షణ అధికారి వివరించడం జరిగినది వరి పొలాలలో చీడపీడల గుర్తింపు మరియు మిత్ర పురుగులు పొలంలో రైతులకు ప్రత్యక్షంగా చూపించడం జరిగినది. వరి పైరులో ఆకు ఎండు తెగులు ఎర్రనల్లి అక్కడక్కడా గోధుమ రంగు మరియు తెల్లపేను దోమ గమనించడం జరిగినది. పురుగుల ఉధృతి తక్కువగా ఉన్నది కాబట్టి ఈ సమయంలో పురుగుమందులు వాడవలసిన అవసరం లేదు ఒకవేళ పిచికారి చేయదలుచుకుంటే వేప సంబంధించిన మందులు అయిన వేప నూనెల పదివేల పిపిఎంను ఒక్క మిల్లీమీటర్ ఒక లీటర్ నీటిని కలిపి పిచికారి చేయాలి అన్నారు.ఈ కార్యక్రమంలో కేంద్రీయ సమగ్ర ససిరక్షణ కేంద్రం, అధిపతి మనోజ్ఞురి గోస్వామి, వీరయ్య చౌదరి సమగ్ర ససిరక్షణ అధికారి, అనిల్ కుమార్ బి సహాయక్షణ అధికారి, ఏపీ బి బాబు టెక్నికల్ అసిస్టెంట్ మరియు టి అమరేశ్వర రావు రిటైర్ ప్లాంట్ ప్రొటెక్షన్ ఆఫీసర్ పేర్రాజు రిటైర్డ్ ప్లాంట్ బ్రీడర్ మండల వ్యవసాయ శాఖ విఏఏలు, బీహెచ్ఈఎల్ ప్రకృతి వ్యవసాయ సిబ్బంది గ్రామ సర్పంచి భావన మధుపూర్ణ చందు, పంచాయతీ బోర్డు మెంబర్ బూరుగుపల్లి రాజు, జజ్జవరపు వెంకటేశ్వరరావు, రైతులు పాల్గొన్నారు.

## ఈ నెల 29న మున్సిపల్ కౌన్సిల్ సమావేశం



పెద్దాపురం, మేజర్ న్యూస్ : ఈ నెల 29వ తేదిన సోమవారం ఉదయం 11 గంటలకు, మున్సిపల్ కౌన్సిల్ హాలు నందు కౌన్సిల్ సాధారణ సమావేశం మున్సిపల్ ఛైర్‌పర్సన్ బొడ్డు తులసి మంగతాయారు అధ్యక్షతన నిర్వహించబడునని, కమీషనర్ కె.శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన తెలుపుతూ ఈ సమావేశంలో మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు, కోఆప్షన్ మెంబర్లు పాల్గొననున్నారని, కమీషనర్ తెలిపారు. కావున పురపాలక సంఘ వివిధ శాఖల విభాగాధిపతులు విధిగా హాజరు కావాలని, కమీషనర్ తెలిపారు.

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునికి కౌన్సిల్ సత్కారం



సామర్లకోట, మేజర్ న్యూస్ : జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు అందుకున్న దేవగుప్తపు వీరన్న ను సామర్లకోట మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు శుక్రవారం ఘనంగా సన్మానించింది. ఇటీవల ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకుని సామర్లకోట మున్సిపాలిటీ పరిధిలో బ్రౌన్ పేట ఎలిమెంటరీ పాఠశాలకు చెందిన ఉపాధ్యాయుడు వీరన్న జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందుకున్నవిషయం తెలిసిందే. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ఇంచార్జి మున్సిపల్ ఛైర్ పర్సన్ గోకిన సునీత దేవి, మున్సిపల్ వైస్ చైర్మన్ ఊబా జాన్ మోజెస్, కమిషనర్ ఎ శ్రీవిద్య పలువురు కౌన్సిల్ సభ్యులు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న వీరన్న ను దుస్సాలువాతో సత్కరించి పూలమాలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పలువురు కౌన్సిలర్లు, మున్సిపల్ ఎలిమెంటరీ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అప్పాజీ గుప్తా, పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

# పోషణ విలువలతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలి



**– సూపర్వైజర్ నాగ పార్వతి**

**గండేపల్లి, మేజర్ న్యూస్ :** పోషణ విలువలతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ నాగ పార్వతి అన్నారు. 8వ రాష్ట్రీయ పోషణ మాసంలో భాగంగా జెడ్ రాగంపేట సెక్టార్ పరిధిలోని గండేపల్లి మండలం తాళ్లూరు అంగన్వాడి సెంటర్ ఆధ్వర్యంలో స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద కార్యక్రమంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ నాగ పార్వతి మాట్లాడుతూ పోషణ విలువలతో కూడిన ఆహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. అంగన్వాడి సెంటర్ల ద్వారా గర్భవతులకు, బాలింతలకు చిన్నపిల్లలకు పౌష్టికరమైన ఆహారాన్ని అందిస్తున్నారని అర్హులైన అందరూ సద్వినియోగం చేసుకుని తద్వారా ఆరోగ్యానికి పెంపొందించుకోవాలని కోరా రు. లబ్ధిదారులందరికీ అవగాహన కల్పించేందుకు స్టాల్స్ ఏర్పాటు చేసి ఆరోగ్యకరమైన, పోషక విలువలతో కూడిన ఆహారాన్ని ఎలా తయారు చేయాలో అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో డాక్టర్ హరిత మరియు 104తో కూడిన వైద్య సిబ్బంది పాల్గొని పరీక్షలు నిర్వహిం చారు. అనంతరం వైద్యాధికారిణి హరిత మాట్లాడుతూ ప్రతినెల గ్రామంలోకి రెండుసార్లు 104 వాహనం అందుబాటులోకి వస్తుందని గ్రామస్తులంతా సద్వినియోగం చేసుకుని వైద్య చికిత్సలు తీయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శీలమంతుల వీరబాబు, అంగన్వాడీ కార్యకర్తలు వై వెంకట్ లక్ష్మి, పి, చిన్నారి, మరియు ఆరోగ్య సిబ్బంది, గర్భవతులు, బాలింతలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఐదు వేల మందికి అన్నదానం



జగ్గంపేట, మేజర్ న్యూస్ : గత 39 సంవత్సరముల క్రితం నిర్మించిన శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయం ఇది. కాకినాడ జిల్లా, జగ్గంపేట మండలం, జే కొత్తూరు గ్రామం శివారుణ నిలిచిన కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయం వద్ద ప్రతి శుక్రవారం అన్న సమారాధన కార్యక్రమం జరుగుతుంది. గత 39 సంవత్సరముల నుండి ఈ ఆలయం దినదినాభివృద్ధి చెందుతుంది. ప్రతి శుక్రవారం వేలాదిమందికి దాతల సహాయంతో ఆలయ కమిటీ వారి ఆధ్వర్యంలో అన్నదానం చేస్తారు ఆశ్చర్యం ఏమిటంటే ఈ ఆలయం వద్ద అన్న దానం చేయడానికి దాతలు పోటీపడతారు. దేవీ నవరాత్రుల సందర్భంగా ఈ శుక్రవారం ఆలయానికి అధిక సంఖ్యలో భక్తులు వచ్చి అమ్మవారి దర్శనం చేసుకుని, అమ్మవారి ప్రసాదం స్వీకరించారు. సుమారు ఐదు వేల మంది భక్తులకు అన్నదానం జరిగింది. కాకినాడ వాస్తవ్యులు అబ్బిరెడ్డి తాతాజీ శ్రీమతి చక్రవేణి, వెంకట నాగ సాయిరాం శ్రీమతి విజయ వారి కుటుంబ సభ్యుల సహకారంతో ఈ శుక్రవారం అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# శ్రీశ్రీ మహాలక్ష్మీ నమోస్తుతే..

# శ్రీ మహాలక్ష్మీ అవతారంలో మరిడమ్మ అమ్మవారు దర్శనం

**– భజన కార్యక్రమాలలో పాల్గొన్న భజన కళాకారులు**

**– అమ్మవారిని దర్శించుకున్న భవానిలు, భక్తులు**



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం పట్టణంలో వేంచేసియున్న శ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి ఉభయ తెలుగు రాష్ట్రాలలో ప్రసిద్ధి చెందిన పెద్దాపురం మరిడమ్మ అమ్మవారి దేవస్థానం ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా దేవి శరన్నవరాత్రులు దేవస్థాన అసిస్టెంట్ కమీషనర్ కె.విజయలక్ష్మీ ఆధ్వర్యంలో జరుగుతున్నాయి. శుక్రవారం ఐదవ రోజు అమ్మవారు శ్రీశ్రీ మహాలక్ష్మీ అమ్మవారిగా దర్శనమించ్చారు. అమ్మవార్కి బంగారు వెండి పుష్పార్చన, పంచామృతాభిషేకం, పార్థివేశ్వరునికి అభిషేకం నిర్వహించారు. అసిస్టెంట్ కమీషనర్ కె.విజయలక్ష్మీ ఆధ్వర్యంలో భక్తులకు, భవానీలకు దర్శనం ఏర్పాట్లు చేయడం జరిగింది. దీనిలో భాగంగా ఐదవ రోజు శ్రీ లలితా మహిళా భజన సమాజం (మర్లావ) కామన స్వామి బృందం, శ్రీ విఘేశ్వర భజన కళాకారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో భజన కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. వీరికి దేవస్థాన అసిస్టెంట్ కమీషనర్ కె.విజ యలక్ష్మీ కామన స్వామి బృందాన్ని శాలువతో సత్కరించి, అమ్మవారి చిత్రపటం, ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో వేదపండితులు ఐ.వి.ప్రసాద శర్మ, ఎన్.వి.శాస్త్రి, ఆసాదులు రాయ రామచంద్ర ప్రసాద్ (నాని), రాయ విజయ్‌కుమార్, సిబ్బంది ఎస్.వెంకటరమణ, వరహాలు, క్రాంతివీర్, లోవ, శివ, శ్రీ విఘేశ్వర భజన కళాకారుల సంక్షేమ సంఘం జాయింట్ సెక్రటరీ మరియు శ్రీ శివరామ బాలభక్త భజన సమాజం అధ్యక్షులు పచ్చిపాల ప్రసాదరావు, సంఘం ఉపాధ్యక్షులు ఇనుగంటి రామకృష్ణ, వ్యవస్థాపకులు ఎలిశెట్టి కామరాజు, డైరెక్టర్ గుర్రం అప్పన్నదొర, వీరబాబు, సత్తిబాబు, సత్యనారాయణ, మహిళా భజన సమాజం సభ్యులు, భక్తులు, తదితరులు ఉన్నారు. అనంతరం దేవస్థాన ఆధ్వర్యంలో అమ్మవారి దర్శనానికి వచ్చిన భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు.

# తీపర్రులో స్వస్థ నారీ స్వశక్త్ పరివార్ అభియాన్



**పెరవలి, మేజర్ న్యూస్ :** తీపర్రు గ్రామంలో సెప్టెంబర్ 26వ తేదీ శుక్రవారం కానూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్స్ కె. హేమరాజు, డాక్టర్ పి. తేజశ్రీ ఆధ్వర్యంలో "స్వస్థ నారీ స్వశక్త్ పరివార్ అభియాన్ " కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ తేజశ్రీ మాట్లాడుతూ ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం స్త్రీ ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం ఆరోగ్యంగా ఉంటుంది తద్వారా గ్రామం రాష్ట్రం ఆరోగ్యాకరంగా ఉంటుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో క్యాన్సర్ లక్షణాలు గురించి వివరించి మరియు బి పి, షుగర్ పరీక్షలు నిర్వహించడం వారికీ మందులు అందించటం జరుగుతుంది. ఈ కార్యక్రమంనకు ముఖ్య అతిదులుగా గ్రామ సర్పంచ్ శ్రీమతి కోటిపల్లి శ్రీదేవి, గ్రామ యమ్పిటిసి ర్యాలి వెంకటేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి పి.సుష్మా, గ్రామ టిడిపి అధ్యక్షులు కంటిపూడి సూర్యనారాయణ, టిడిపి నాయకులు మొగల్లపు సీతారాముడు, టిడిపి గ్రామనాయకుల కరుటూరి వేణుగోపాలకృష్ణ, జనసేన అధ్యక్షులు ప్రత్తిపాటి ప్రసాద్ కుమార్, మరియు గ్రామ బిజెపి అధ్యక్షులు సింహాద్రి సత్యనారాయణ,కరుటూరి సుబ్బారావు,కర్రీ ఆంజనేయులు, పంచాయతీ సభ్యులు మరియు గ్రామ కూటమి నాయకులు పాల్గొన్నారు. కానూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి శ్రీమతి పి. తేజశ్రీ వైద్య పరీక్షలు చేసి క్యాన్సర్ గురించి వివరించి అవగాహన కలిగించటం జరిగింది. ఈ కార్యక్రమంలో కానూరు పిహెచ్సి సిబ్బంది సిహెచ్ఓకే. జయమణి, యమ్ పిహెచ్ఈఓ యమ్ రాజా మోహన్, కె వి నాగేశ్వర రావు, సిబ్బంది ఏయన్ యమ్.సిహెచ్.అక్కమ్మ, యమ్యల్హెచ్పి పి.అను,హెల్త్ అసిస్టెంట్ వి.రాజశేకర్ పాల్గొన్నారు. ప్రతీ పదిహేను రోజులకు ఒకసారి 104 సంచార వాహనము ద్వారా వచ్చి ఆయా గ్రామాలలో సంచార చికిత్స ప్రోగ్రాంలో అందించే వైద్య సేవలను వీలైనంత ఎక్కువమంది గ్రామ ప్రజలు వినియోగించుకోవాలని కొరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సిబ్బంది ఆశాలు పాల్గొన్నారు.

## బలుసులపేటలో వర్షానికి కూలిన ఇళ్లను పరిశీలించిన కూటమి నాయకులు



సామర్లకోట, మేజర్ న్యూస్ : సామర్లకోట పట్టణ పరిధి బలుసులపేటలో ఇటీవల కురిసిన వర్షానికి ఇల్లు కూలి మూడు కుటుంబాలు నిరాశ్రయుల విషయం విదితమే.కాగా శుక్రవారం పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప తనయుడు నిమ్మకాయల రంగనాగ్ కూటమి నాయకులతో కలిసి వెళ్లి ఇంటిని సందర్శించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి రంగనాగ్ పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. బడుగు శ్రీకాంత్, కంటే జగదీష్ మోహన్, అడబాల కుమారస్వామి, అందుగుల జార్జి చక్రవర్తి,సరోజ వాసు, గుడాల శంకర్, కాళ్ళ రవీంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## జగ్గంపేటలో ఘనంగా సహస్ర కుంకుమ పూజలు



**జగ్గంపేట, మేజర్న్యూస్ :** జగ్గంపేటలోని టీచర్స్ కాలనీ రామాలయం వద్ద దేవీ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శుక్రవారం సహస్ర కుంకుమ పూజలు ఘనంగా నిర్వహించారు. కరుటూరి వెంకటలక్ష్మి, గుర్రం వేణు, అడపా లక్ష్మీ ఆధ్వర్యంలో ఈ యొక్క సహస్ర కుంకుమ పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళలు పాల్గొని పూజలు నిర్వహించారు.అమ్మవారి ప్రసాదాలు స్వీకరించారు.కరుటూరి వీర్రాజు వెంకటలక్ష్మి దంపతులు పీటలపై కూర్చుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలందరికీ ఆయురారోగ్యాలు,లక్ష్మీ కటాక్షం లభించాలని సహస్ర కుంకుమ పూజలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ పూజలు చేయడం వల్ల అమ్మవారి అనుగ్రహం,అమ్మవారిని ఆరాధించడానికి,ఆమె కృప పొందడం జరుగుతుందన్నారు.కుంకుమ పూజలు చేయడం వల్ల మహిళలకు ఆయురారోగ్యాలు కలుగుతాయన్నారు. కోరని కోరికలు నెరవేరుతాయన్నారు.

## సాయం చేసిన కుటుంబంపైనే విమర్శలా



**గండేపల్లి, మేజర్ న్యూస్ :** సాయం చేసిన కుటుంబంపైనే విమర్శలు చేస్తారా అంటూ గండేపల్లి మండలం పి నాయకంపల్లి వైసిపి నాయకులు మలిరెడ్డి పాపారావు బాలకృష్ణ ను ప్రశ్నించారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లా డుతూ అసెంబ్లీలో నందమూరి బాలకృష్ణ జగన్ను సైకో అని వ్యాఖ్యానించడాన్ని తప్పుపట్టారు.ఆనాడు వైయస్ రాజశేఖర్ రెడ్డి వల్ల మీరు జైలుకు వెళ్లకుండా హాస్పిటల్లోనే ఉన్నారని గుర్తుచేశారు.మనకు ఒక కుటుంబం సాయం చేసినప్పుడు ఆ కుటుంబాన్ని గుర్తుంచుకోకపోయిన పరవాలేదు విమర్శలు చేయకూడదన్నారు. ఈ విషయం కూడా బాలకృష్ణకు తెలియకపోవడం విచారకరమన్నారు.

## ఆదిత్యలో మహిళా కబడ్డీ పోటీలు



**గండేపల్లి, మేజర్ న్యూస్ :** సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీ గర్ల్స్ హాస్టల్ నందు నిర్వహించిన కబడ్డీ ఫైనల్ పోటీలు ఉత్సాహపూరిత వాతావరణంలో హోరాహోరీగా సాగాయి. ఈ సందర్భంగా ఫైనల్ పోటీలకు విచ్చేసిన ఆదిత్య యూనివర్సిటీ ఛాన్సలర్ డా నల్లమిల్లి శేషారెడ్డి క్రీడాకారులను పరిచయం చేసుకుని మాట్లాడుతూ విద్యతో పాటు క్రీడలు యువతకు ఎంతో ముఖ్యం అని క్రీడా పోటీల వలన పోటీ తత్వం స్నేహభావం పెంపొందుతాయి అని మానసిక శారీరక దృఢత్వానికి క్రీడలు దోహదం చేస్తాయి అని వివరించి విజేత టీమ్ కు ట్రోఫీఅందజేసి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ ఇంచార్జ్ జి హరీష్ రెడ్డి,వార్డెన్ సరిత ఫీజికల్ డైరెక్టర్ రవి విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రగతిలో మూడు రోజుల వర్క్ షాప్ నిర్వహణ



**గండేపల్లి, మేజర్ న్యూస్ :** సూరంపాలెం ప్రగతి ఇంజనీరింగ్ కళాశాలలో ఎలక్ట్రికల్ ఆండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విభాగం మరియు శ్రీ ముద్ర ప్రై లిమిటెడ్ వారి సంయుక్త ఆధ్వర్యంలో అడ్వాన్స్డ్ పవర్ ఎలక్ట్రానిక్స్ అండ్ సిమ్యూలేషన్ యుసింగ్ సిమ్ పవర్ సిస్టమ్స్ అనే అంశం పై వర్కషాప్ నేటితో ముగియుచున్నది అని కళాశాల చైర్మన్ డా పరుచూరి కృష్ణారావు తెలియచేసారు. అనంతరం ముఖ్యఅతిధిగా విచ్చేసిన గిరీష్ గుప్తా మాట్లాడుతూ నేటి పోటి సమాజంలో నూతన ఆవిష్కరణలు ముఖ్యమన్నారు.ప్రిన్సిపాల్ డా జి నరేష్ మాట్లాడుతూ మూడు రోజుల పాటు నిర్వహించిన వర్క్షాప్ ద్వారా మ్యాట్ ల్యాబ్ లో వివిధ అధునిక మెళుకువలను విద్యార్ధులకు నేర్పించి, వారితో సాధన చేయించారు అని తెలియుచేసారు. అనంతరం ముఖ్య ఆతిధిని సత్కరించారు.ఈ కార్యక్రమం లో ఇఇఇ విభాగాధిపతి కెవి దుర్గాప్రసాద్, డైరెక్టర్ మానేజ్మెంట్ ఎంవి హరనాధబాబు, వైస్ ప్రెసిడెంట్ ఎం సతీష్, కె సత్యనారాయణ,నరేష్, ప్రోగ్రామ్ కోఆర్డినేటర్లు,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# సమస్యలపై జీరో అవర్లో కౌన్సిలర్లు ధ్వజం...

– కౌన్సిలర్ జగదీశ్ రాజీనామా ఆమోదం



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** వార్డుల్లో ప్రజలు ఎదుర్కుంటున్న సమస్యలపై కౌన్సిలర్లు అధికారులపై ధ్వజమెత్తరు.సామర్లకోట మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం శుక్రవారం ఇంచార్జ్ చైర్ పర్సన్ గోకిన సునేత్రా దేవి అధ్యక్షతన జరిగింది. తొలుత జరిగిన జీరో అవర్ లో కౌన్సిలర్లు కరణం రాజ్ కుమార్, నేతల హరిబాబు, పిట్టా సత్యనారాయణ, కాళ్ల శ్యామల, పాలిక కుసుమ చంటిబాబు, పిల్లాడి సత్యవతి, రెడ్డి లోవ కుమారి, కో ఆప్షన్ సభ్యులు మన్యం చంద్రరావులు వారి వార్డులలో సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ప్రజా సమస్యలను పట్టించుకోవడం లేదని వారు అధికారులపై మండిపడ్డారు. సభ్యులు అడిగిన సమస్యలపై మున్సిపల్ కమిషనర్ ఎ శ్రీవిద్య, సానిటరీ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ తదితరులు వివరణిచ్చారు. అనంతరం అజెండాలో అంశాలపై చర్చ జరగగా ఎజెండాలోని 1, 46, 48, 51 అంశాలను వాయిదా వేసి మిగిలిన అంశాలను సభ్యులు ఆమోదించారు. టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ మంజుల మున్సిపల్డి ఈ శశిధర్ తదితర అధికారులు పాల్గొన్నారు. సిబి ఎం సెంటర్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయాలి. భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహాన్ని సిబి ఎమ్ సెంటర్లో ఏర్పాటు చేయాలని పిట్ట సత్యనారాయణ నేతల హరిబాబు పాలిక కుసుమ తదితరులు వినతి పత్రం అందజేశారు బహుజన కౌన్సిలర్లు మున్సిపల్ వైస్ చైర్మన్ గోకిన సుమిత్ర దేవికి వినతి పత్రం అందజేశారు.

**కౌన్సిలర్ జగదీశ్ రాజీనామా ఆమోదం :**
సాధారణ సమావేశం అనంతరం జరిగిన అత్యవసర సమావేశంలో కౌన్సిలర్ యార్లగడ్డ జగదీష్ రాజీనామాపై ప్రత్యేక చర్చ జరిగింది. ఈ సందర్భంగా కౌన్సిల్ సభ్యులు జగదీశ్ రాజీనామా ను సభ్యులు ఆమోదించారు. సమావేశంలో వైస్ చైర్మన్ ఊబా జాన్ మోజస్, అందరు కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.

# లంబాడీలను ఎస్‌టి జాబితా నుండి తొలిగించాలి



– తెలంగాణ ఆదివాసీ ఉద్యమానికి ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ జేఏసి సంపూర్ణ మద్దతు

**చింతూరు, మేజర్ న్యూస్** : అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు మండలంలోనీ లంబాడీలను ఎస్‌టి జాబితా నుండి తొలిగించాలని సాగుతున్న ఉద్యమంలో భాగంగా ఇటీవలే ప్రజాప్రతినిధుల సుప్రీం కోర్ట్ ఇంప్లీడ్ పిటీషన్‌లో భద్రాచలం ఎంఎల్ఏ తెల్లం వెంకట్రావు, ఉమ్మడి ఆదిలాబాద్ మాజీ ఎంపి సోయం బాపూరావ్ తో పాటు, ఆంధ్రా ప్రాంతం నుండి సీనియర్ ఆదివాసీ నాయకులు, అడ్వకేట్ ఆత్రం నవీన్ కూడా ఇంప్లీడ్ అయినందుకు అభినందిస్తూ.. ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ జేఏసీ చింతూరు డివిజన్ చైర్మెన్ జల్లి నరేష్ ఆధ్వర్యంలో చింతూరులో సన్మానించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ జేఏసి కేంద్ర కమిటీ సభ్యులు మడివి నెహ్రూ మాట్లాడుతూ.. లంబాడీలను ఎస్‌టి జాబితా నుండి తొలిగించాలని తెలంగాణలో ఆదివాసీలు సాగిస్తున్న ఉద్యమానికి ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ జేఏసి మరియు భాగస్వామ్య ప్రజా, ఉద్యోగ, ఉపాధ్యాయ, యువజన, విద్యార్థి, మహిళా సంఘాలు బేషరతుగా సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నామని స్పష్టం చేశారు. 1/70, 3 జిఓ, ఎస్‌టి జాబితా నుండి లంబాడీల తొలగింపు అంశాలు ఉద్యమాలు రెండు తెలుగు రాష్ట్రాల ఆదివాసీల ఉమ్మడి ఉద్యమాలని ఈ అంశాలలో ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ జేఏసీ తెలంగాణ ఆదివాసీలకు సంపూర్ణ మద్దతుగా అండగా ఉంటామని అలానే ఐక్య ఉద్యమానికి కూడా సిద్ధమని ప్రకటించారు. సీనియర్ నాయకులు ఆత్రం నవీన్ మాట్లాడుతూ..పార్టీలు, పాలకులు కలిసి ఆదివాసీల హక్కులను ఆధారంగా, రిజర్వేషన్లను, సంపదను దోచుకునే కుట్రతో.. రాజ్యాంగ విరుద్ధంగా, ఆర్టికల్ 342 మరియు 244 అధికారాలను కాలరాస్తు 1976 ప్రాంతంలో గిరిజనేతరులైన లంబాడిలను ఎస్‌టి జాబితాలో కలిపి ఆదివాసీ సమాజ అభివృద్ధికి గండి కొట్టారని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనే ఆదివాసీ సమాజమంతా ఏకమై గత రెండు దశాబ్దాలుగా ఉద్యమస్తున్న, ప్రభుత్వాలు పట్టించుకోని కారణంగా న్యాయపోరాటానికి పూనుకున్నామన్నారు. అలానే తెలంగాణాలో జరుగుతున్న లంబాడిలను ఎస్‌టి జాబితానుండి తొలగించాలని చేస్తున్న ఉద్యమానికి ఆంధ్రా ఆదివాసీలం సంపూర్ణంగా మద్దతుగా ఉంటామని, ఈ నెల 28న ఛలో భద్రాచలం – ధర్మ యుద్ధానికి ఆదివాసీలు భారీగా తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియ ఉద్యోగ నాయకులు తిమ్మ సాయి, తోడం దేసయ్య, ఏపిఏజెఏసి డివిజన్ వైస్ చైర్మెన్ కారం సాయిబాబు, చింతూరు మండల చైర్మెన్ పొడియం రామకృష్ణ, చట్టి ఉప సర్పంచి తుర్రం రాముడు, చింతూరు మండల వైస్ చైర్మెన్ కుంజా శ్రీను, జూనియర్ అడ్వొకేట్ ఆసి దుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీలంక జైలు నుండి నలుగురు మత్స్యకారులకు విముక్తి



**కాకినాడ, మేజర్ న్యూస్** : శ్రీలంక జాఫ్నా జైలులో 52 రోజులపాటు నిర్బంధంలో ఉన్న నలుగురు మత్స్యకారులు కే శ్రీను వెంకటేశ్వర్, కర్రీ నూకరాజు బుర్రయ్య, చందా నాగేశ్వర్ రావు, పంతాడి బ్రహ్మానందం జైలు నుంచి విడుదలై స్వదేశానికి చేరుకోనున్నారు. మత్స్యకారులు నాగపట్నం వెళ్లి ఒక పాత ట్రాలర్ పడవ కొనుగోలు చేసి తిరిగి వస్తుండగా, నావిగేషన్ లోపం కారణంగా తెలియ కుండానే శ్రీలంక జలాల్లోకి ప్రవేశించారు. దీనితో శ్రీలంక నేవీ గత ఆగస్టు 4న అదుపులోకి తీసుకొని జాఫ్నా జైలులో ఉంచింది. జాఫ్నాలోని కయిట్స్ సివిల్ కోర్టు సెప్టెంబర్ 12న వారి విడుదలకు ఆదేశాలు జారీ చేసి, పడవను కూడా తిరిగి ఇవ్వాలని ఆ కోర్టు ఆదేశించినా, అనుసంధాన లోపాలు, ప్రక్రియల ఆలస్యం కారణంగా వారి స్వదేశ ప్రవేశం ఈ నెల 25వ తేదీ వరకు వాయిదా పడింది. ఎంపీ సానా సతీష్ బాబు, ఏపీ భవన్ కమిషనర్ డా. ఆర్జా శ్రీకాంత్, శ్రీలంక కోస్ట్ గార్డ్ కమాండర్ దినేష్ జే తో ప్రత్యేక సమన్వయం జరిపి, కోర్టు నుంచి మళ్లీ స్పష్టమైన అనుమతులు పొందిన అనంతరం, మత్స్యకారులను సెప్టెంబర్ 26న మధ్యాహ్నం 2 గంటలకు విడుదల చెయ్యబోతున్నట్లుగా తెలిపారు.

శ్రీలంక నౌకాదళం అంతర్జాతీయ సముద్ర సరిహద్దు రేఖ వరకు తీసుకువెళ్లి, భారత కోస్ట్‌గార్డ్ అధికారులు రామేశ్వరంలోని మండపం బేస్ సమీపంలో సాయంత్రం 6 గంటలకు అధికారికంగా అప్పగించనున్నారని ఎంపీ సతీష్ ప్రకటనలో తెలిపారు.

# భూమిని కాపాడుకుంటే, భూమాత మనల్ని కాపాడుతుంది- డా. అడ్డాల



కాకినాడ, మేజర్ న్యూస్ : స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాలలో కాకినాడ ఐడిఏ మరియు ఆదిత్య కళాశాల ఎన్.ఎస్.ఎస్. విద్యార్థుల ఆధ్వర్యంలో భారీ ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా కాకినాడ ఐడిఎ కార్యదర్శి డా. అడ్డాల మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 26 న ప్రపంచవ్యాప్తంగా ప్రపంచ పర్యావరణ ఆరోగ్య దినోత్సవం ను జరుపుకుంటారని, దీని ముఖ్య ఉద్దేశం మానవ ఆరోగ్యంపై పర్యావరణం యొక్క ప్రభావాన్ని గురించి ప్రజలకు అవగాహన కల్పించడం అని, ఈ దినోత్సవాన్ని ఇంటర్నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ ఎన్విరాన్‌మెంటల్ హెల్త్ 2011 లో గుర్తించిందని, మన ఆరోగ్యం మరియు పర్యావరణ ఆరోగ్యం ఒకదానితో ఒకటి చాలా లోతుగా ముడిపడి ఉంటాయని, గాలి కాలుష్యం, నీటి కాలుష్యం, రసాయనాలకు గురికావడం మరియు వాతావరణ మార్పులు వంటి పర్యావరణ కారకాలు అనేక రకాల ఆరోగ్య సమస్యలకు దారితీస్తాయని, పరిశుభ్రమైన మరియు ఆరోగ్యకరమైన పరిసరాలు ఉన్నప్పుడే మనుషులు ఆరోగ్యంగా జీవించగలుగుతారని అన్నారు. ఈ సంవత్సరం థీమ్ (నేపథ్యం) పర్యావరణ ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి మరియు మానవ ఆరోగ్యాన్ని రక్షించడానికి కృషి చేయాలని ఈ రోజు మనకు గుర్తు చేస్తుందని, మొక్కలు నాటడం, కాలుష్యాన్ని తగ్గించడం, నీటిని సంరక్షించడం వంటి చర్యల ద్వారా మనం పర్యావరణ ఆరోగ్యానికి దోహదపడవచ్చని అన్నారు.ఆదిత్య కళాశాల అకడెమిక్ డైరెక్టర్ డా. బిఇఎల్ఎన్ నాయుడు మాట్లాడుతూ మన చుట్టూ ఉన్న పర్యావరణాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్యంగా ఉంచుకోవడం మనందరి బాధ్యత అని, అప్పుడే మనం రోగాల బారిన పడకుండా ఉండగలమని, పర్యావరణ ఆరోగ్య పరిరక్షణ ద్వారా భవిష్యత్తు తరాలకు సురక్షితమైన మరియు ఆరోగ్యకరమైన ప్రపంచాన్ని అందించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రామింగ్ ఆఫీసర్ తేజేశ్వరరావు, కాకినాడ ఐడిఏ సభ్యులు, ఆదిత్య కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## కాకినాడ జిల్లాలో బిఎస్ఎన్ఎల్ సేవలు మరింత మెరుగుపరుస్తాం

– కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్




**కాకినాడ, మేజర్ న్యూస్** : కాకినాడ జిల్లాలో భారత్ సంచార్ నిగం లిమిటెడ్ (బిఎస్ఎన్ఎల్) సేవలు మరింత మెరుగు పరిచేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ తెలిపారు. ప్రైవేట్ టెలికం ఆపరేటర్లు నుండి ఎదురవుతున్న తీవ్రమైన పోటీని తట్టుకుని తక్కువ ధరల్లో, వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించడంతోపాటు ప్రతి పల్లెకు నెట్వర్క్‌ను విస్తరించేందుకు బిఎస్ఎన్ఎల్ ప్రణాళికలు రూపొందిస్తుందని, ఇందులో భాగంగా కాకినాడ జిల్లాలో మొదటి దశలో ఎంపిక ప్రాంతాల్లో 10 4జి టవర్లు ఏర్పాటు కోసం సహకరించాలని జిల్లా బిఎస్ఎన్ఎల్ అధికారులు చేసిన విజ్ఞప్తి మేరకు జిల్లాలో వేములవాడ, విరవాడ, వేమలపాలెం, మాధవపట్నం, అన్నవరం, జి.కొత్తపల్లి, పైడికొండ, రాపాక, మూలపేట, అమీనాబాద్ ప్రాంతాల్లో కొత్త టవర్లు ఏర్పాటు చేయాలని ఇప్పటికే బీఎస్ఎన్ఎల్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎ.రాబర్ట్‌కు లేఖ రాయడం జరిగింది అన్నారు. భవిష్యత్తులో దశలవారీగా సిగ్నల్స్ లేని ప్రాంతాల్లో కొత్త టవర్లు ఏర్పాటు చేయడంతోపాటు, సిగ్నల్ వ్యవస్థను ఆధునికరించి వినియోగదారులకు మెరుగైన సేవలందించేందుకు తనవంతు చేస్తానని ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ తెలిపారు.

## రజక సమస్యలు పరిష్కరించాలి



**కాకినాడ, మేజర్ న్యూస్** : రాష్ట్రంలో రజకులు అనేక సమస్యలు ఎదుర్కొంటూరని వాటిని ప్రభుత్వం పరిష్కరించాలని రాష్ట్ర రజక దారుల సంఘం తూర్పుగోదావరి జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. శుక్రవారం కాకినాడలోని సుందరయ్య భవన్‌లో వృత్తిదారుల సంఘం సమావేశం జిల్లా అధ్యక్షుడు కోనేటి రాజు అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా కోనేటి రాజు మాట్లాడుతూ రాష్ట్రంలో రజకులపైన రజక మహిళలపైన అనేక రకాల దాడులు జరుగుతున్నాయి వాటిని అరికట్టేందుకు రక్షణ చట్టం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రజకుల ఆస్తులు, ఖాళీ స్థలాలపై కబ్జాదారుల కన్ను పడిందని వాటికి రక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. రజక వృత్తిదారులకు దోబీ ఘాట్లు నిర్మించి ఉచితంగా విద్యుత్‌ని ఇవ్వాలన్నారు. రజక వృత్తిదారులకు 50 ఏళ్లకే పింఛన్ ఇస్తానన్న ప్రభుత్వ హామీని నిలుపుకోవాలని కోనేటి రాజు డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో సంఘం నాయకులు వానపల్లి గంగాధరం, పేట అప్పారావు, పోలిపల్లి శీను, మద్ది కనకరాజు, బాబురావు, శోభన్ బాబు, నాగేష్, నాగేశ్వరరావు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

### కనకదుర్గమ్మవారి ఆలయానికి ఉత్సవ మూర్తిని బహూకరణ



**కాకినాడ, మేజర్‌న్యూస్** : గాంధీనగర్ రైతుబజార్ ఆవరణ లో గల శ్రీ కనకదుర్గమ్మ ఆల యానికి అమ్మవారి పంచలోహ ఉత్సవమూర్తి విగ్రహాన్ని యరు బండి సత్య రోహిణి అనే భక్తురాలు, ఆమె కుమారుడు సత్య చంద్ర చేతుల మీదుగా ఆలయానికి బహూకరించారు. గతంలో వీరు అమ్మవారి గుడి అభివృద్ధికి తమ వంతుగా ఎంతో కృషి చేశారు.

ఈ సందర్భంగా ఆలయ పూజారి శేషు కుమార్ మాట్లాడుతూ ఆలయంలో ఉత్సవమూర్తి లేదని భక్తులు సత్య రోహిణి చెప్పడంతో ఆమె తన కుమారుడు సత్య చంద్రతో ఈ ఉత్సవ విగ్రహాన్ని ఆలయానికి బహూకరించారని వివరించారు. ఈ కార్యక్రమంలో పేర్ల నాగేశ్వరరావు, కోనపు రెడ్డి శంకర్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పీఎం స్వనిధి 2.0 'లోక కళ్యాణ్ మేళా' పై అవగాహన కార్యక్రమం



**కాకినాడ, మేజర్ న్యూస్** : కాకినాడ నగర పాలక సంస్థ మెప్మా ఆధ్వర్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన పీఎం స్వనిది 2.0 'లోక కళ్యాణ్ మేళా' పథకంపై సెప్టెంబర్ 25న స్మార్ట్ సిటీ కార్యాలయంలో అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి టౌన్ ప్రాజెక్టు అధికారి కె.శైలజ అధ్యక్షత వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ బి.ప్రియంవద మాట్లాడుతూ, వీధి విక్రయదారులు మరియు చిన్న వ్యాపారులు పీఎం స్వనిది 2.0 ద్వారా మూడవ విడత వరకు రుణ సౌకర్యం పొందవచ్చని తెలిపారు. మొదటి విడతలో రూ.15,000, రెండవ విడతలో రూ.25,000, మూడవ విడతలో రూ.50,000 వరకు రుణాలు అందనున్నట్లు వివరించారు. ఇప్పటివరకు రుణాలు పొందని అర్హులైన లబ్దిదారులు మేప్మా కార్యాలయంలో సంప్రదించి దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. బ్యాంకులు అర్హులైన వారికి వెంటనే రుణాలు మంజూరు చేయాలని సూచించారు. లీడ్ డిస్ట్రిక్ మేనేజర్ సిహెచ్.ప్రసాద్ మాట్లాడుతూ, ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి భీమా యోజన, సురక్ష భీమా యోజన వంటి ఇన్సూరెన్స్ పథకాలలో వీధి వ్యాపారులు తప్పక భాగస్వాములు కావాలని పేర్కొన్నారు. టౌన్ ప్రాజెక్ట్ అధికారి కె.శైలజ మాట్లాడుతూ, వీధి వ్యాపారులు డిజిటల్ లావాదేవీలను (యుపిఐ) ప్రోత్సహించాలని సూచించారు. ఇలా చేస్తే క్యాష్‌బ్యాక్ లాంటి ప్రయోజనాలు కూడా లభించనున్నాయని చెప్పారు. ప్రతి చిరు వ్యాపారి పీఎం స్వనిది పథకంలో పేరు నమోదు చేసుకోవాలనీ, పట్టణంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వెండింగ్ జోన్లలో వ్యాపారం చేయాలనిది ఆమె సూచించారు. పీఎం స్వనిది 2.0 లో కాకినాడ నగరపాలక సంస్థ నందు సుమారు 15,000 లోన్స్ మంజూరు చేయనున్నాము అని, ఈ అవకాశంను వీధి వ్యాపారస్తులు అందరూ సద్వినియోగపరుచుకోవాలి అని ఆమె తెలియజేసారు. మెప్మా జిల్లా అధికారి రవి శంకర్ మాట్లాడుతూ, రుణదారులు బ్యాంకుల ద్వారా రుణం పొందడం ద్వారా వడ్డీ వ్యాపారులపై ఆధారపడకుండా, ప్రభుత్వ రాయితీలను పొందే అవకాశం ఉందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం నందు వీధి వ్యాపారులకు హెల్త్ క్యాంప్ కూడా ఏర్పటుచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మెప్మా సిటీ మిషన్ మేనేజర్ డి.వెంకట్రాజు, పోస్టల్ డిపార్ట్మెంట్ మేనేజర్ రాజకుమార్, ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ నందాజీ, యుపిఎ సూపరింటెండెంట్ సతీష్, మెప్మా కమ్యూనిటీ ఆర్గనైజర్లు, వెల్ఫేర్ సెక్రెటరీలు, టౌన్ వెండింగ్ కమిటీ సభ్యులు మరియు అనేకమంది వీధి వ్యాపారులు పాల్గొన్నారు.

# గిరిజనులతో బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీ చేయాలి

### – శాసనసభలో ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి



**రంపచోడవరం,మేజర్‌న్యూస్** : రాష్ట్రంలో ఐటీ డీఏలు పరిధిలోని పెండింగ్‌లో ఉన్న బ్యాక్‌లాగ్ పోస్టులు నింపితే గిరిజను లకు చాలా మేలు జరుగుతుందని రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్ పర్సన్, ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి శాసనసభలో ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారు. షెడ్యూల్ ఏరియాలోని 100శాతం ఉద్యోగాలు కల్పించిన ఘనత దివంగత స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు కు దక్కుతుందని, దానిని జీవో నెం: 3గా మార్చి ఏజెన్సీ వాసులకు నూరుశాతం ఉద్యోగాలు గిరిజన పక్షపాతి, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కల్పించారని పేర్కొన్నారు. ఇదిలా ఉండగా ఒక్క డి ఎస్ సి తీయని వైకాపా అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి కూటమి ప్రభుత్వాన్ని విమర్శించే అర్హత లేదన్నారు. గొప్ప విషయం ఏమిటంటే ఏజెన్సీప్రాంతంలో గిరిజనులు 2019 ఎన్నికల్లో ఎంపీ, ఎక్కువ ఎమ్మెల్యే స్థానాలు వైకాపాకే మొగ్గు చూపడం విశేషమన్నారు. అయినా జీవో నెం: 3 కొరకు సుప్రీం కోర్టులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం తరుపున స్పందించడంలో చాలా నిర్లక్ష్యం చేశారని, ఒకరకంగా గిరిజన ద్రోహిగా, గిరిజనుల పొట్ట కొట్టిన వ్యక్తిగా జగన్ రెడ్డి మిగిలారని ఎమ్మెల్యే శిరీష దేవి విమర్శించారు. దీనివలన వేలాది మంది గిరిజనులు నిరుద్యోగులుగా మారారని, ఈ జీవో ముఖ్య ఉద్దేశ్యం ఉద్యోగాల కల్పనతోపాటు ఏజెన్సీలో అక్షరాస్యత శాతం పెంచడం కోసమేనన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు అరకు ఎన్నికల ప్రచార సభలో హామీ ఇచ్చిన విధంగా జీవో నెం.3 స్థానంలో కొత్త జీవో తీసుకువచ్చి గిరిజన ప్రాంతంలో ఉద్యోగ అవకాశాలు గిరిజనులకు దక్కేలా చూడాలన్నారు.

# అర్హులకు పెన్షన్ మంజూరులో అలసత్వం



రంపచోడవరం, మేజర్ న్యూస్ : అర్హులకు పెన్షన్ మంజూరు చేయడంలో అలసత్వం తగదని సిపిఐ డివిజన్ కార్యదర్శి జుత్తుక కుమార్ శుక్రవారం విమర్శించారు. అర్హులకు పెన్షన్ మంజూరు చేయడంలో సచివాలయం సిబ్బంది, ఉన్నతాధికారులు నిద్రమత్తు వీడాలని అన్నారు. రంపచోడవరం ఎర్రంరెడ్డి నగర్ లో చెరుకూరి చక్రపాణి ఇంటి వద్దకు వెళ్లిన సిపిఐ డివిజన్ కమిటీ నాయకులు ముందుగా పరామర్శించారు. ఈ సందర్భంగా కుమార్ మాట్లాడుతూ చక్రపాణి గత రెండు సంవత్సరాల నుండి ప్రమాదానికి గురై మంచానికి పరిమితమై ఉన్నారని, అతనికి ప్రభుత్వం నుండి ఎటువంటి వైద్యం కానీ సహాయ సహకారాలు కానీ అంద లేదన్నారు. కుటుంబ పోషణ చాలా కష్టంగా మారిందని, కనీసం మెడికల్ డిపార్ట్మెంట్ ద్వారా రావలసిన యూరినల్ బ్యాగ్స్, టాబ్లెట్స్ ఇవ్వడం లేదని, పెన్షన్ మంజూరు చేయడంలో సంబంధిత శాఖ అధికారులు పూర్తిగా వైఫల్యం చెందారని, బాధిత చక్రపాణి కుటుంబం సమస్య పట్టించుకున్న దాఖలాలు లేవని కుమార్ ధ్వజమెత్తారు. ఆరోగ్యపరంగా మంచాన పడిన ప్రతి పెన్షన్ లబ్ధిదారుడికి పెన్షన్ అందే విధంగా మెడికల్ డిపార్ట్మెంట్ ఆఫీసర్లు చర్యలు తీసుకోవాలని కుమార్ డిమాండ్ చేశారు. తక్షణమే అడిషనల్ డీఎంహెచ్ఓ ఈ సమస్యను పరిష్కరించి, అతనికి కావలసిన మందులు, యూరిన్ బ్యాగ్స్ అందే విధంగా చర్యలు తీసుకోవాలని, ఉన్నతాధికారులతో మాట్లాడి పెన్షన్ మంజూరు చేయాలని కుమార్ డిమాండ్ చేశారు. ఆరోగ్య సమస్యల వలన ఇబ్బందులకు గురవుతున్న ప్రతి ఒక్కరి సమస్యను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించే విధంగా ఐటీడీఏ పీవో చర్యలు తీసుకోవాలని కోరారు. గ్రీవెన్స్ లో పెట్టుకున్న అర్జీలు బుట్ట దాఖలు చేయకుండా పరిష్కరించాలని, ప్రజలకు భరోసా కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలు గోముదుర్గ, డివిజన్ కమిటీ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, వంతల కృష్ణ పాల్గొన్నారు.

# ఆలయ పడమటి రాజగోపురం ఎదురుగా ఉన్న షాపుల్లో షార్ట్ సర్క్యూట్




**అన్నవరం, మేజర్ న్యూస్** : కాకినాడ జిల్లా శంఖవరం అన్నవరం పుణ్యక్షేత్రమైన శ్రీ వీర వెంకట సత్యనారాయణస్వామి ఆలయ పడమర రాజగోపురం వద్ద ఉన్న దుకాణ శుక్రవారం తెల్లవారుజామున 3:00 గంటల అగ్ని ప్రమాదం సంభవించింది. ఈ విషయం తెలిసిన వెంటనే దేవస్థానం ఈవో పేర్ల సుబ్బారావు, దేవస్థానం అధికారులు, భద్రత సిబ్బంది, ఫైర్ సిబ్బంది అగ్నిమాపక పరికరాలతో సిబ్బంది మంటలను అదుపు చేశారు. ఫ్యాన్సీ గోడౌన్ మరో దుకాణాలకు మంటలు వ్యాపించాయి. ఈ ప్రమాదానికి విద్యుత్‌ఘాతమే కారణమని అధికారులు భావిస్తున్నారు. భారీగా ఆస్తి నష్టం వాటిల్లినట్లు సమాచారం. ప్రమాదం సంభవించిన పరిసరాలను సింహాచలం దేవస్థానం ఈవో త్రినాధరావు, ఆర్డిఓ రమణి పరిశీలించారు.

# ఘన వ్యర్థాల నిర్వహణపై సీఆర్పీలకు శిక్షణ



**రంపచోడవరం, మేజర్ న్యూస్** : రంపచోడవరం మండలం ఐ.పోలవరం గ్రామ పంచాయతీలో శుక్రవారం సీఆర్పీలకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. లోకల్ ట్రైనింగ్ సెంటర్ (ఎల్‌టి సి)లో రంపచోడవరం డివిజన్ కు సంబంధించి నాలుగు మండలాలు రంపచోడవరం, గంగవరం, దేవీపట్నం, మారేడుమిల్లి సీఆర్పీలకు ఘన వ్యర్థాల నిర్వహణ – గృహస్థాయి వ్యర్థాల వర్గీకరణపై ఒకరోజు ట్రైనింగ్ ప్రోగ్రాం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రంపచోడవరం మండల డిప్యూటీ ఎంపిడిఓ వై.రాజు, రంపచోడవరం డివిజనల్ పంచాయతీ కార్యాలయం జూనియర్ అసిస్టెంట్ చవలం తమ్మన్న దొర హాజరయ్యారు. ముందుగా రంపచోడవరం మండల డిప్యూటీ ఎంపిడిఓ వై రాజు మాట్లాడుతూ 1000 కుటుంబాలకు ఒక సిఆర్‌పి వర్క్ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల సిఆర్‌పి లు, ఐ.పోలవరం పంచాయతీ కార్యదర్శి, ఎఫ్‌టిసి సుబ్బారావు, రంపచోడవరం డివిజనల్ పంచాయతీ కార్యాలయం సిబ్బంది, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# ఐటీడీఏ లలో ఖాళీలను భర్తీ చేస్తాం!

### – శాసనమండలిలో గిరిజన మంత్రి సంధ్యారాణి



**రంపచోడవరం, మేజర్ న్యూస్** : రాష్ట్రంలో గిరిజన ప్రాంతాల్లోని పలు ఐటీడీఏల్లో మొత్తం 127 పోస్టులు ఖాళీగా ఉన్నాయని, ప్రత్యక్ష నియామక పోస్టులను ఏపీపీఎస్సీ, డీఎస్సీ ద్వారా భర్తీ చేస్తామని రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖా మంత్రి గుమ్మడి సంధ్యారాణి శాసనసభలో ప్రకటించారు. రాష్ట్రంలోని గిరిజన ప్రాంతాల్లోని పలు ఐటీడీఏల్లో మొత్తం 127 పోస్టులు ఖాళీగా ఉన్నాయని, ప్రత్యక్ష నియామక పోస్టులను ఏపీపీఎస్సీ, డీఎస్సీ ద్వారా భర్తీ చేస్తామని రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖా మంత్రి సంధ్యారాణి తెలిపారు. శాసనమండలిలో సభ్యులు అడిగిన ప్రశ్నకు ఆమె సమాధానమిచ్చారు. గిరిజన సంక్షేమ శాఖలో 2 వేల టీచర్ పోస్టులను డీఎస్సీ ద్వారా ప్రభుత్వం భర్తీ చేసిందని మంత్రి వివరించారు. గత ప్రభుత్వం ఐదేళ్లలో ఒక్కరికీ పదోన్నతి కల్పించలేదన్నారు. కానీ కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే 19 మందికి పదోన్నతి ఇచ్చామన్నారు. ఐటీడీఏల్లో ఐఏఎస్ అధికారులను నియమించామన్నారు. కొత్తగా నియమించిన ఉపాధ్యాయ పోస్టుల కారణంగా ఎప్పటి నుంచో విద్యాబుద్ధులు నేర్పుతున్న కాంట్రాక్టు టీచర్లను తొలగించే ప్రతిపాదన ఏదీలేదని మంత్రి సంధ్యారాణి స్పష్టం చేశారు.

